ప్రజాశక్తి

మంగళవారం 8 జూలై 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

26న కోర్టుకు హాజరుకండి

బిఎన్ రోడ్డు అధ్వాన స్థితిపై ఏడుగురు అధికారులకు కోర్టు నోటీసులు

ప్రజాశక్తి - చోడవరం : చోడవరం నియోజకవర్గంలోని భీమునిపట్నం - నర్సీపట్నం (బిఎన్ రోడ్డు) రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేయడంతో సంబంధిత ఏడుగురు అధికారులకు కోర్టు నోటీసులు జారీచేసింది. ఈ నెల 26న కోర్టుకు అధికారులు హాజరవ్వాలని ఆ నోటీసులో పేర్కొంది. పిటీషనర్ న్యాయవాదులు భూపతిరాజు, ఎబి.భూషణ్, సీనియర్ న్యాయవాది కాండ్రేగుల డేవిడ్ కలిసి మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ పదేళ్ల నుంచి బిఎన్ రోడ్డు అధ్వానంగా ఉందని తెలిపారు. నేడు వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తరుచూ ప్రమాదాలు జరుగుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదన్నారు. వాహనాలు విపరీతంగా దెబ్బతినడం, ప్రయాణాలు ఆలస్యం కావడం, అనుకున్న సమయానికి గమ్యం చేరకపోవడం, రాకపోకలు మిగతా 2లో..

ప్రభుత్వ రంగ పరిరక్షణే ధ్యేయంగా..!

- సార్వత్రిక సమ్మెకు సిద్ధమైన స్టీల్‌ప్లాంట్, పోర్టు, షిప్‌యార్డు, భెల్, రక్షణ రంగ కార్మికులు
- పారిశ్రామిక ప్రాంతాల్లో ప్రచార హోరు
- ఎక్కడికక్కడ గేట్ మీటింగులు, కరపత్ర పంపిణీలు

సమ్మె ప్రచారంలో రక్షణ రంగ ఉద్యోగులు, కార్మికులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణే ధ్యేయంగా విశాఖ కార్మికవర్గం ముందుకు కదులుతోంది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసిస్తూ ఈ నెల 9న సమ్మె బాట పడుతోంది. ఈ జాతీయ సమ్మెలో భాగంగా ఇప్పటికే పారిశ్రామిక ప్రాంతంలో ప్రచారం హోరెత్తింది. బైకు ర్యాలీలు, ప్రచార జాతాలు, కరపత్ర పంపిణీలు, గేట్ మీటింగ్‌లతో ఇప్పటికే కార్మిక సంఘాల నేతలంతా అందరిలో చైతన్యం నింపారు. సమ్మె ప్రాధాన్యతను తెలియజెప్పారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి సహా కార్మిక సంఘాలన్నీ ఈ సమ్మెలో భాగస్వామ్యం కానున్నాయి. వైజాగ్ స్టీల్‌ప్లాంట్, పోర్టు, షిప్‌యార్డు, భెల్, రక్షణ రంగం, ఎల్‌ఐసి, రైల్వే తదితర సంస్థల్లో కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొనున్నారు. 17 ప్రధానమైన డిమాండ్లతో ఈ సమ్మె సాగుతోంది. రాష్ట్రంలో 'కూటమి' పార్టీలకు చెందిన కార్మిక సంఘాలైన టిఎన్‌టియుసి, జనసేన ట్రేడ్ మిగతా 2లో..

గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై సమీక్ష

పోలీసాధికారులతో మంత్రి అనిత

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈ నెల 9న జరిగే సింహాచలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని అధికారులంతా ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని విజయవంతంగా నిర్వహి ంచాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సూచించారు. జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, దేవస్థానం ఈవో వేంద్ర త్రినాధరావు, ఇతర అధికారులతో గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం స్థానిక పోలీస్ కమిషనర్ కార్యాలయ సమావేశం మందిరంలో ఆమె సమీక్షించారు. పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. గత అనుభవాలను దష్టిలో పెట్టుకొని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తరాంధ్రతో పాటు, ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు వచ్చే అవకాశముందన్నారు.



మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వ రంగ పరిరక్షణే ధ్యేయంగా..!

యూనియన్‌లు సైతం కేంద్ర విధానాలపై విశాఖలో తిరుగుబాటు జెండా ఎగరేస్తున్నాయి.

ఎందుకీ సమ్మె

విశాఖ అభివృద్ధికి పట్టుగొమ్మలు.. ప్రభుత్వ రంగ సంస్థలు. వీటిపై కేంద్రం దాడి చేస్తోంది. ప్రైవేటీకరిస్తోంది. లేబర్ కోడ్స్ అమలుకు పూనుకుంటోంది. పనిగంటలు పెంచుతోంది. ఇప్పటికే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న నాయకులకు షోకాజ్ నోటీసులు ఇస్తూ, సస్పెన్షన్‌లు విధిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఇక లేబర్ కోడ్స్ అమలైతే కార్మిక హక్కులు, చట్టాలన్నీ హననమైనట్టే. ఈ నేపథ్యంలోనే కార్మికవర్గం పిడికిలెత్తుతోంది.

హిందుస్థాన్ షిప్‌యార్డులో... ఏళ్ల తరబడి ఎల్అండ్ఎం సిరీస్ ఉద్యోగులను పర్మినెంట్ చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. దీనిపై కార్మికులు ఉద్యమిస్తున్నారు. స్టాఫ్ టు ఆఫీసర్స్, వర్క్‌మెన్ టు స్టాఫ్ ప్రమోషన్స్ ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులకు రూ.26 వేలు వేతనం చెల్లించాలని, షిప్‌యార్డులో వర్క్‌మెన్, స్టాఫ్‌ను శాశ్వత ప్రాతిపదిక మీద రిక్రూట్‌మెంట్ చేయాలన్న ప్రధాన డిమాండ్లతో కార్మికులు సమ్మెకు దిగుతున్నారు.

రక్షణ రంగంలో... సమ్మెకు మద్దతుగా సంఘీభావ కార్యక్రమాలను చేపడుతున్నట్లు విశాఖ డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ తెలిపింది. ఒపిఎస్ అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే గేట్ మీటింగ్‌లు నిర్వహించినట్టు పేర్కొంది.

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో.. లేబర్ కోడ్స్ అమలుకు ముందుగానే కార్మిక హక్కులపై యాజమాన్యం, కేంద్రంలోని బిజెపి దాడి పెంచాయి. 3500 మంది కాంట్రాక్టు కార్మికులను అకారణంగా తొలగించేశారు. విఆర్ఎస్ పేరుతో వందల సంఖ్యలో పర్మినెంట్ ఉద్యోగులను ఇంటికి పంపించేస్తున్నారు. ఉక్కులో ఉత్పత్తిపై దొంగ దెబ్బతీసి తద్వారా ప్లాంట్‌ను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు చూస్తున్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, స్టీల్ యాజమాన్యం అందుకు సహకరిస్తున్నాయి.

విశాఖ పోర్టులో.. ఆసుపత్రిని ప్రైవేట్ వాళ్లకు ఇచ్చేందుకు పోర్టు యాజమాన్యం టెండరు పిలిచింది. హెచ్‌పిసిఎల్‌లో కార్మిక సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దీంతో కార్మికులంతా సమ్మెకు వెళ్తున్నారు.

9న నగరంలో భారీ ర్యాలీ

సమ్మెలో భాగంగా 9న అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు విశాఖ నగరంలోని దొండపర్తి దరి రైల్వే డిఆర్ఎం ఆఫీస్ నుంచి భారీ కార్మిక ప్రదర్శన జరుగుతుందని, దీన్ని జయప్రదం చేయాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కో -కన్వీనర్ కుమారమంగళం పిలుపునిచ్చారు

26న కోర్టుకు హాజరుకండి

స్తంభించడం వంటి కారణాలతో చోడవరం పట్టణంలో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయాలన్నింటినీ కోర్టుకు విన్నవించామన్నారు. రోడ్డు నిర్మాణంలో తాత్సారం చేస్తున్న అధికారులు కోర్టుకు సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. కోర్టు జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి, డివిజనల్ ఇంజినీరు, స్థానిక ఆర్ అండ్ బి అధికారి, తహశీల్దార్, ఎంపిడిఒలకు నోటీసులు పంపించినట్టు తెలియజేశారు.

ఐద్వా మహాసభ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : 28వ వార్డులో ఐద్వా మహాసభ కె.మణి, ఆర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం పందిమెట్టలో నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి సత్యవతి నివేదిక ప్రవేశపెట్టారు. గత కాలంలో సాధించిన విజయాల గురించి వివరించారు. నూతన అధ్యక్షురాలిగా మల్లేశ్వరి, కార్యదర్శిగా బి.సత్యవతితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ప్రైవేట్ స్కూళ్ల వేధింపులపై ఫిర్యాదు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ప్రైవేట్ పాఠశాలల్లో 'ఫ్రీ' సీటు విద్యార్థుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఉచిత సీటు కార్పొరేట్ స్కూల్‌లో వచ్చినా యాజమాన్యాలు తమ పిల్లలను ఎప్పుడు బయటకు నెట్టేస్తాయోనన్న భయాందోళన తల్లిదండ్రుల్లో నెలకొంటోంది. ఈ ఏడాదీ వారికి ఇబ్బందులే ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో స్వయంగా జిల్లా విద్యాశాఖాధికారి ఎదుటే పిల్లల తల్లిదండ్రులు తమ కష్టాలను సోమవారం మొరపెట్టుకోవడం కనిపించింది. ఎప్పుడూ లేని రీతిలో ఈసారి కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు పోటెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిఇ 12 (1) సి జిఒను విడుదల చేస్తూ 25 శాతం మేర ప్రతి స్కూల్‌లో 'ఉచిత సీట్లు' పేద పిల్లలకు ఇవ్వాలని పేర్కొంది. దానికి విశాఖలోని కార్పొరేట్ స్కూల్స్ ససేమిరా అంటున్నాయి. భాష్యం, నారాయణ, రాక్‌డేల్, పోలెక్స్, సిల్వర్ ఓక్స్, గ్రీన్‌డేల్, చైతన్య టెక్నో వంటి యాజమాన్యాలు మొండికేస్తున్నాయి. పలు కార్పొరేట్ విద్యాసంస్థలు పిల్లలను తమ స్కూల్స్‌లో చేర్చుకోవడం లేదని, ఒకవేళ చేర్చుకున్నా ఆధార్ కార్డులో తప్పులున్నాయని, ఆదాయం ఎక్కువని సాకులు చెబుతూ సీట్లు ఇవ్వకుండా చూస్తున్నాయంటూ విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురవ్వడం కనిపించింది. కొన్నిచోట్ల రెండేళ్ల వరకూ స్కూల్‌లో ఉంచుకుని బుక్స్ కొనాలని, స్పోర్ట్స్ ఫీజులు చెల్లించాలని ఏదో ఒక వంక పెట్టి ఆర్థికంగా వేధిస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఉచిత సీటు పిల్లలను వేరుగా కూర్చోబెట్టి ఏమీ చెప్పకుండా వివక్షకు గురిచేస్తున్నారని 'ప్రజాశక్తి' ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తల్లికి వందనం సమాచారం కూడా భాష్యం యాజమాన్యం తమకివ్వడం లేదంటూ డిఇఒకు చెప్పారు. ప్రభుత్వం అందించే ఉచిత పుస్తకాలు తమకు అందడం లేదని, పిల్లలు ఎలా చదువుకోవాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను వీరంతా వేడుకోగా డిఇఒ ప్రేమ్‌కుమార్‌ను ఆయన ఆదేశిస్తూ తక్షణమే యాజమాన్యాలతో చర్చించాలని, సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

స్పోర్ట్స్ ఎరీనాను జివిఎంసి స్వాధీనం చేసుకోవాలి

మేయర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గంగారావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎంవిపి.కాలనీలోని ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనా కాంట్రాక్టర్ నుంచి వెంటనే బకాయిలు వసూలు చేయాలని, స్పోర్ట్స్ ఎరీనాను జివిఎంసి స్వాధీనం చేసుకోవాలని కోరుతూ జివిఎంసి కమిషనర్‌కు, మేయర్‌కు సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు సోమవారం వినతిపత్రం అందజేశారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులలో భాగంగా సుమారు రూ.25 కోట్ల నిధులతో సుమారు ఎకరం 40 సెంట్లలో రెండంతస్తుల్లో ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనాను అధునాతన హంగులతో 2022లో నిర్మించారని తెలిపారు. దీని ఆపరేషన్ - మెయింటెనెన్స్ - మేనేజ్మెంట్‌ను 2023 నుంచి ఐదేళ్లపాటు కెకె కార్పొరేషన్ - మొబి కేర్ అనే జాయింట్ వెంచర్ సంస్థకు ఏడాదికి కనీసంగా రూ.1,02,569 అద్దె చెల్లించేలా ఇచ్చేసారని తెలిపారు. ఈ అద్దెను ఏడాదిలో నాలుగు వాయిదాల్లో చెల్లించాల్సి ఉందన్నారు. అయితే ఆ సంస్థ అద్దె చెల్లించడం లేదన్నారు. ఇప్పటి వరకూ సుమారు రూ.2 కోట్లు బకాయి పడిందని తెలిపారు. విద్యుత్, మంచినీటి ఛార్జీలు చెల్లించడం లేదన్నారు. క్రీడలకు మాత్రం కళ్లు తిరిగే ఛార్జీలను వసూలు చేస్తోందన్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.

ఆర్‌టిసి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎపిఎస్‌ఆర్టిసి పిటిడిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్, అద్దెబస్సు, కాల్ ఆన్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ఎపిఎస్ ఆర్టీసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు వి. తులసిరామ్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎపిఎస్‌ఆర్టిసి (పిటిడి)లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు, అద్దెబస్సు, కాల్‌అన్ డ్రైవర్లకు ఒకే యూనిఫార్మ్ గా జీతాల విధానాన్ని డిపోలలో అమలు జరగడం లేదన్నారు. లేబర్ హాలిడేస్,క్యాజువల్ లీవులు ఎవరికీ అమలు పర్చటం లేదన్నారు.

జెవివి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కృష్ణారావు, ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎల్.కృష్ణారావు, వైఎఆర్‌కె.ప్రసాద్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్ఎడి జంక్షన్‌లోని హమ్మీభవన్‌లో జరిగిన జిల్లా మహాసభలో జనవిజ్ఞాన వేదిక నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి వేదిక రాష్ట్ర నాయకులు కె.త్రిమూర్తులు రెడ్డి, పివి.గోపాలరావు, ఆలిండియా పీపుల్ సైన్స్ నెట్‌వర్క్ నాయకులు జి.మురళీధర్ ముఖ్య అతిథులుగా హాజరై ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ ఎన్.చంద్రశేఖర్, డాక్టర్ రమేష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా వైవి.రత్నారావు, కె.శేషగిరిరావు, డాక్టర్ పి.లక్ష్మణస్వామి, ఎ.వాసుదేవరావు, కోశాధికారిగా ఎస్‌వి.రమణ, కార్యదర్శులుగా ఎస్‌వికె.పరశురామ్, చంద్రశేఖర్, పివి.రమణ, నరసింహమూర్తి, సింహాచలం ఎన్నికయ్యారు. వీరితోపాటు పలు సబ్‌కమిటీలకు కన్వీనర్‌లను ఈ మహాసభలో ఎన్నుకున్నారు. సమతా కమిటీకి ఇందు శ్రీనివాస్, ఎడ్యుకేషన్ సబ్‌కమిటీకి యు.కొండలరావు, చెకుముకి కమిటీకి వెంకటరాజు, బి.అప్పలరెడ్డి, పర్యావరణ కమిటీకి త్రినాథ్, తేజ, త్రినాథ్ (ఆనందపురం), స్టడీసర్కిల్స్ కమిటీకి పివి.గోపాలరావు, సైన్స్ క్లబ్ కమిటీకి కె.వి.ప్రసాద్, ఎల్ఐసి వెంకటరావు, డి.ఈశ్వరరావు, కల్చరల్ కమిటీకి వంగపండు దుష్యంత్, హెల్త్ సబ్‌కమిటీకి ఎం.వి.ఆర్.ఎస్.శ్రీకాంత్, సోషల్ మీడియా కమిటీకి చిలకా మూర్తి ఎన్నికయ్యారు.

ఎల్‌జి పాలిమర్స్ బాధితులకు పరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎల్‌జి పాలిమర్స్ బాధితులు అందరికీ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పాలిమర్స్ బాధితుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎల్‌జి పాలిమర్స్ గ్యాస్ విక్టిమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి వి. శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు.

ట్రాఫిక్ సిబ్బందికి పరికరాల అందజేత

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ: విశాఖ నగరంలో అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని పలు సంస్థల సహకారంతో 100 ఏసీ హెల్మెట్లను సోమవారం ట్రాఫిక్ సిబ్బందికి హోం మంత్రి అనిత అందజేశారు. 64 ద్విచక్ర వాహనాలను, డ్రోన్లనూ పంపిణీ చేశారు. ట్రాఫిక్ , శాంతిభద్రతలు మరింత మెరుగ్గా ఉండేందుకు ఇవి దోహదపడతాయన్నారు. దాతలకు, ఎంపీ శ్రీభరత్‌కు అభినందనలు తెలిపారు. మున్ముందు మరిన్ని సేవలు ఉంటాయన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో విశాఖపట్నం.

I.A.21/2024 in O.S.29/2024

బిట్వీన్ :
వెంక ఈశ్వరమ్మ ...పిటిషనర్/వాది
అండ్ :
పి.సింహాచలం & అదర్స్
...రెస్పాండెంట్స్/ప్రతివాది

నోటీసు

To
R-2 : పెదిరెడ్ల గంగరాజు S/o జగన్నాధం నివాసం : డోర్.నెం.1-12, అయ్యన్నపాలెం, సబ్బవరం మండలం, అనకాపల్లి జిల్లా.
R-3 : పెదిరెడ్ల వరహ ఈశ్వరరావు S/o జగన్నాధం నివాసం : డోర్.నెం.1-12, అయ్యన్నపాలెం, సబ్బవరం మండలం, అనకాపల్లి జిల్లా.

పై నెంబరు I.A.21/2024 లో మీకు కోర్టు నుండి ఎన్నిమార్లు నోటిసులు పంపినా, మీరు అందుకోనందున ఈ ప్రకటన ద్వారా మీకు నోటిసులు పంపడమైనది. పై నెంబరు పిటిషన్ **16-07-2025న వాయిదా** అయివున్నది. ఆ రోజున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరయి మీ వాదనలు తెలియజేయవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమందు తీర్మాణం చేయుదురని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

V.V.RAMANA PRASAD
ADVOCATE, Visakhapatnam.
Cell : 9346650651

IN THE HONOURABLE COURT OF II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT ANAKAPALLE
I.A. 530/2024 O.S.353/2024

Between:
Sri Sandrana Srinivasa Rao ... Plaintiff.
And:
1. Smt. Yellapu Sailaja,
2. Kum. Yellapu Ratna Priyavardhini,
3. Yellapu Rohit Manikanta,
4. Sri Yellapu Srinivasa Rao. ... Defendants.

NOTICE

To
1. Smt. Yellapu Sailaja, W/o. late Yellapu Siva Surya Pydithalli Naidu, Hindu, aged, 46 years, residing at D.No.14-8-19/2, Sagi Subbaraju gari Street, Gavarapalem, Anakapalle Town & District.
2. Kum. Yellapu Ratna Priya Vardhini, D/o. late Yellapu Siva Surya Pydithalli Naidu, Hindu, aged 19 years, residing at rest do-.
3. Yellapu Rohit Manikanta, S/o. late Yellapu Siva Surya Pydithalli Naidu, Hindu, aged 6 years, minor, residing at rest do-.

The Petitioner/Plaintiff filed the above petition for temporary injunction against you and the matter is posted to **01-08-2025** for your appearance.

Please take notice that the above petition I.A 530/2024 in O.S.353/2024 stands posted to **01/08/2025** for your appearance before the Hon'ble Court at **10.30 A.M.** in person or through duly instructed Advocate in the above petition failing which the said petition will be heard and determined ex-parte.

By order of the Hon'ble Court.

M.PATTABHIRAMA RAO
L. MADHAVI , K. SUBBALAKSHMI
Advocates for the plaintiff.
Visakhapatnam Gajuwaka.
Dt. 02/07/2025. Cell:9246625602

IN THE HONOURABLE COURT OF II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT ANAKAPALLE
O.S.353/2024

Between:
Sri Sandrana Srinivasa Rao ... Plaintiff.
And:
1. Smt. Yellapu Sailaja,
2. Kum. Yellapu Ratna Priyavardhini,
3. Yellapu Rohit Manikanta,
4. Sri Yellapu Srinivasa Rao. ... Defendants.

SUMMONS

To
1. Smt. Yellapu Sailaja, W/o. late Yellapu Siva Surya Pydithalli Naidu, Hindu, aged, 46 years, residing at D.No.14-8-19/2, Sagi Subbaraju gari Street, Gavarapalem, Anakapalle Town & District.
2. Kum. Yellapu Ratna Priya Vardhini, D/o. late Yellapu Siva Surya Pydithalli Naidu, Hindu, aged 19 years, residing at rest do-.
3. Yellapu Rohit Manikanta, S/o. late Yellapu Siva Surya Pydithalli Naidu, Hindu, aged 6 years, minor, residing at rest do-.

The Plaintiff filed the above suit for declaration and Permanent injunction against you and the matter is posted to **01-08-2025** for your appearance.

Please take notice that the above petition O.S.353/2024 stands posted to **01/08/2025** for your appearance before the Hon'ble Court at **10.30 A.M.** in person or through duly instructed Advocate in the above petition failing which the said petition will be heard and determined ex-parte.

By order of the Hon'ble Court.

M.PATTABHIRAMA RAO
L. MADHAVI , K. SUBBALAKSHMI
Advocates for the plaintiff.
Visakhapatnam Gajuwaka.
Dt. 07/07/2025. Cell:9246625602

మహారాజశ్రీ గాజువాక 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No. 74 / 2025 in O.S. 60 / 2008

బిట్వీన్:
కాటూరి విజయశ్రీ . . . పిటిషనరు
మరియు:
బంగారమ్మ దేవుని మాన్యము & ఇతరులు . . . రెస్పాండెంట్స్

నోటీసు

టు: కాటూరి విజయశ్రీ
భర్త ఆడాయ్స్, క్రిస్టయన్,
వయస్సు 46 సం॥లు, నివాసము
డో.నెం. 32-10-9, షీలానగర్,
బి.హెచ్.పి.వి.పోస్ట్, విశాఖపట్నం-12.

పై నెంబరు గల కేసులో బంగారమ్మ దేవుని మాన్యము & ఇతరులు IA 74/2025 నందు డాక్యుమెంట్లను Receive చేసుకోమని పిటిషన్ వేసి ఉన్నారు. కాగా సదరు పిటిషన్‌లో శ్రీ కోర్టు వారు మీ హాజరు కొరకు **తేది:15-07-2025కి** వాయిదా వేసినారు. కావున పై దినమున మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గాని **ఉదయం గం. 10-30ని॥లకు** పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలను తెలుపవలెను. లేనియెడల పై కేసులో హాజరై మీ ఆక్షేపణలను తెలుపవలెను. లేనియెడల పై కేసులో మీ పరోక్షమున తీర్మాణించబడునని తెలియజేయడమైనది.

(By Order of the Hon'ble Court
B.YASODHARA VEDAMANI
K.V.RAMANA, Advocate
Gajuwaka, Visakhapatnam.
Cell : 9246621519, 9248809471

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి దివ్య సముఖమునకు, అమలాపురం

A.S. No. 37/2018

Between:
దంగేటి ద్రౌపది -అప్పిలెంట్
AND
గుర్రాల చంద్రశేఖరరావు -రెస్పాండెంట్

పేపరు ప్రకటన

R-1: Guthula Chandrasekhara Rao, S/o. Narayana Murthy, Hindu, age 61, D.No. 54-3-15/4, Isukhapeta, Visakhapatnam

R-4: Guthula Kanaka Mahalaxmi, W/o. Chandrasekhara Rao, Hindu aged 58, D.No. 54-3-15/4, Isukhapeta, Visakhapatnam

R-5: Gudala Roja, W/o. Srinivasa Rao, Hindu, age 35, D.No. 54-3-15/4, Isukhapeta, Visakhapatnam

R-6: Guthula Rebeka Rani, W/o. Chandrasekaha Rao, Hindu, age 32, D.No. 54-3-15/4, Isukhapeta, Visakhapatnam

పై నెంబరు అప్పీలులో A.S. No. 37/2018 లో రెస్పాండెంట్ అయిన R1, R4, R5, R6 లకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీకు అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం రెస్పాండెంట్స్ అయిన R1, R4, R5, R6 లకు పేపరు ప్రకటన వేయమని ఆర్డరు పాస్ చేసినారు. **వాయిదా 10-7-2025వ తేదీన** అయి వున్నది. రెస్పాండెంట్స్ అయిన R1, R4, R5, R6 లు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని వాయిదా రోజున కోర్టు నందు హాజరు కావలెను. లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా: 10-07-2025
సమయం : ఉదయం 10.30 ని॥లకు

Sri. K.Mallaparaju
Sri. K.S.Sriram
Advocates, Amalapuram

పైప్ లైన్ లీక్ : తాగునీరు వృథా

ప్రజాశక్తి - ఆనందపురం : ఆనందపురం మండలంలోని బీపీ కల్లాల రోడ్డులో ఉన్న పంతులుగారు తోట కాలనీలో తాగునీటి పైప్‌లైన్ లీక్ కావడంతో మంచినీరు వృథాగా పోతోంది. బోనీ వాటర్ వర్క్స్ నుండి విశాఖపట్నం వెళ్తున్న ప్రధాన పైప్ లైన్ పగిలిపోయింది. వేములవలస గ్రామ పంచాయతీ పరిధిలోకి వచ్చే ఈ ప్రాంతంలో నాలుగు నెలల క్రితం కూడా పైప్ లైన్ మరమ్మత్తులు జరిగాయి. మళ్లీ అక్కడే పైప్‌లైన్ లీకేజీకి గురయింది. వృథా నీరు రోడ్లపైకి వచ్చి చెరువులా మారిపోయింది. దోమలు పెరుగుతున్నాయి. కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. జివిఎంసి అధికారులు స్పందించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మాస్టర్ ప్లాన్ రోడ్లను అభివృద్ధి చేయాలని వినతి

ప్రజాశక్తి-మధురవాడ, కొమ్మాది : జివిఎంసి జోన్ -2 పరిధిలోని మాస్టర్ ప్లాన్ రహదారులను అభివృద్ధి చేయాలని కోరుతూ విఎంఆర్‌డిఎ కమిషనర్‌కు విశాఖ జిల్లా టిడిపి పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులు వాండ్రాసి అప్పలరాజు వినతిపత్రం అందించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ ప్రాంతంలో ఉన్న ప్రజలు, వాహన చోదకులు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మధురవాడ ప్రాంత ప్రజలు నగరంలోకి రావాలన్నా, తగరపువలస వైపు వెళ్లాలన్న ప్రధాన రహదారి మధురవాడ సర్వీస్ రోడ్డును వినియోగిస్తున్నారని, ఇవి నిత్యం రద్దీగా మారి వాహన చోదకులు ఇబ్బందులకు, ప్రమాదాలకు గురవుతున్నారని వివరించారు. ఈ సమస్యకు పరిష్కార మార్గంగా మధురవాడ ప్రాంత అంతర్గత రహదారులు, మాస్టర్ ప్లాన్ రోడ్డు తక్షణం అభివృద్ధి పరచాలని కోరారు. దీని వల్ల ట్రాఫిక్ సమస్యకు పూర్తిగా పరిష్కార మార్గం దొరుకుతుందని వివరించారు.

120 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన సోమవారం జివిఎంసి ఒకటో వార్డు రాజవీధిలో వైద్య శిబిరం నిర్వహించారు. ఇంటింట సర్వేలో భాగంగా క్షయ, సుగర్, బిపి, దగ్గు తదితర వ్యాధులున్న 120 మందిని ఇటీవల ఆరోగ్య సిబ్బంది గుర్తించారు. వీరందరికీ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి సుస్మిత, సిఐ వై.హరి, ఎఎన్‌ఎం వరలక్ష్మి, హెల్త్ విజిటర్ పద్మజా రాణి, క్షయ విభాగం సూపర్‌వైజర్లు ప్రేమ్, చక్రవర్తి, శ్రీను, టిడిపి నాయకులు తమ్మిన సూరిబాబు, గరే చంద్రమౌళి, గిడుతూరి శ్రీనివాసరావు, కొప్పల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తు న్న వైద్యులు సుస్మిత

పిహెచ్‌సిని సందర్శించిన టిబి అధికారి

వైద్యులతో మాట్లాడుతున్న టిబి అధికారి రమేష్

ప్రజాశక్తి-కొమ్మాది : మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా క్షయ, లెప్రసి నివారణ అధికారి డాక్టర్ ఆర్.రమేష్ సోమవారం సందర్శించారు. డాక్టర్ దీపికాదేవి హాజరయ్యారు. సోమవారం కొమ్మాదిలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ క్యాంపు నిర్వహించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంపులో రెండు వారాలకు మించిన దగ్గు, సాయంత్రం పూట జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, 60 సంవత్సరాల పైబడిన వారు, ధూమపానం, సుగర్ వ్యాధిగ్రస్తులకు ఈ క్యాంప్‌లో 50 మంది నుంచి పరీక్షల కోసం కఫం సేకరించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ సూపర్‌వైజర్ వి.వీరబ్రహ్మం, సురేష్, అనూష, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ క్రీడాకారులకు జెర్సీలు

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఇటీవల నిర్వహించిన వేసవి శిబిరంలో శిక్షణ పొందిన ఫుట్ బాల్ క్రీడాకారులకు టీచర్స్ హెల్ప్ ఆధ్వర్యాన సోమవారం జెర్సీలు, షార్ట్‌లను పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు చేతుల మీదుగా అందజేశారు. క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో జెర్సీలు అందజేసిన టీచర్స్ హెల్ప్ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలమాంబ ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి అక్కరమాని చినబాబు, క్రీడాకారులు అనకాపల్లి శివ, కె.చంద్రశేఖర్, జామి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'సుపరిపాలనకు తొలి అడుగు'

ఆరిలోవలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి -యంత్రాంగం

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా 'సుపరిపాలనకు తొలి అడుగు'పేరుతో ఆ పార్టీల నాయకులు చేపట్టిన ప్రచారాలు జిల్లాలో పలు చోట్ల కొనసాగుతున్నాయి.

భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు పరిధి తోట వీధిలో ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి కరపత్రాల ద్వారా సోమవారం టిడిపి నాయకులు, కార్య కర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, నాయకులు సిహెచ్.రమణ, కె.నాగరాజు, ఎం.సంజీవ్ కుమార్ పాల్గొన్నారు

ములగాడ : జివిఎంసి 59వ వార్డు పరిధి హిమాచల్‌నగర్ నుంచి ములగాడ హౌసింగ్ కాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రి వరకు ఇంటింటికీ కూటమని నాయకులు తిరిగి ప్రచారం చేశారు. ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గణబాబు ఏడాది కాలంలో అమలుచేసిన ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నక్క లక్ష్మణరావు, రామ్మోహన్ నాయుడు,ఉరుకుటి హరిబాబు, డొంకన రాంబాబు పాల్గొన్నారు.

ఆరిలోవ : తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పర్యవేక్షణలో 12వ వార్డులో విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి ఏదువాక సన్యాసిరావు ఆధ్వర్యాన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. నెహ్రూనగర్, దుర్గా నగర్, కనకదుర్గా నగర్ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీచేశారు. కూటమి ప్రభుత్వ పాలన గురించి ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందని అర్హుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపల్లి రామకృష్ణ, రాగుల తిమోతి, రాగుల షారోని పాల్గొన్నారు.

అనకాపల్లి రూరల్ : జివిఎంసి 83వ వార్డు లక్ష్మీదేవి పేటలో మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు సోమవారం సుపరిపాలన తొలి అడుగు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్రి గోపి, కాండ్రేగుల ముకుందం, మల్ల శివనారాయణ, కొణతాల పెద్ద వాసు, తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : సబ్బవరం మేజర్ పంచాయితీ శివారు పెద నాయుడుపాలెం గ్రామంలో టిడిపి పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గండి ముత్యాలనాయుడు, బర్నికాన సాయినాథరావు, కోరాడ శ్రీనివాసరావు, రెడ్డి దేముడు పాల్గొన్నారు.

నేడు తాగునీటికి అంతరాయం

ప్రజాశక్తి-మధురవాడ : జివిఎంసి 5, 6, 7, 8 వార్డుల్లో మంగళవారం కుళాయిల ద్వారా తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని నీటి సరఫరా అధికారులు తెలిపారు. గోస్తని హెడ్ వాటర్ వర్క్స్ నుండి తాగు నీటిని పంపింగ్ చేయు ప్రధాన పైప్ లైన్ మారికవలస వద్ద లీకేజీకి గురైందని, దాని మరమత్తుల కారణంగా నీటి పంపింగ్ నిలుపుదలచేస్తున్నట్లు వివరించారు. దీనిలో భాగంగా 5వ వార్డు పరిధి బోయపాలెం హౌసింగ్ కాలనీ, పరదేశిపాలెం, బోరవానిపాలెం, సాయిరాం కాలనీ, మారికవలస ఆర్‌జెకె, వైఎస్ఆర్.కాలనీ, శారదానగర్, శివశక్తి నగర్, కొమ్మాది, 6వ వార్డు పరిధి కొమ్మాది విలేజ్, బక్కన్నపాలెం, రేవళ్లపాలెం, రిక్షా కాలనీ, వైభవనగర్, పి.ఎం.పాలెం, ৪1, ৪2, ৪3, ఎ1 హౌసింగ్ కాలనీలు, 7వ వార్డు పరిధి వాంబే కాలనీ, చంద్రంపాలెం, కళానగర్, కృష్ణానగర్, ఎన్జీవోస్ కాలనీ, స్వతంత్ర నగర్, గణేష్ నగర్, మిథిలాపూరి వుడా కాలనీ, పాత మధురవాడ, పిలకవానిపాలెం, 8వ వార్డు పరిధి రెవెన్యూ లే-అవుట్, షిప్‌యార్డు కాలనీ, బృందానగర్ తదితర ప్రాంతాలకు కుళాయిల ద్వారా తాగునీటి సరఫరా ఉండదని తెలిపారు. ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయనున్నట్లు వివరించారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

మందుబాబులకు జరిమానా

ప్రజాశక్తి-పేగుంట : పెందుర్తి పోలీసు స్టేషన్ పరిధిలో మందు తాగి వాహనాలు నడిపిన 7 మందికి రూ.70 వేలు జరిమానా విధిస్తూ రెండవ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పినట్లు పోలీసులు వివరించారు.

బిఎల్‌ఒలకు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి -పద్మనాభం : పద్మనాభం ఎంపిడిఒ కార్యాలయంలో మండల స్థాయిలో పనిచేస్తున్న బూత్ లెవెల్ అధికారులు (బిఎల్‌ఒ)కు ఓటర్ జాబితాపై సోమవారం శిక్షణా తరగతులను ప్రారంభించారు. స్థానిక తహశీల్దార్ కె.ఆనందరావు ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన శిక్షణ తరగతులను ఆర్‌డిఒ సంగీత్ మాధుర్ పరిశీలించారు. బూత్ లెవెల్ అధికారులతో మాట్లాడి సమస్యలనడిగి తెలుసుకున్నారు. బిఎల్‌ఒలు క్షేత్రస్థాయిలో పరిశీలించి కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, సవరణ వంటి కార్యక్రమాలు ఎటువంటి పక్షపాతం లేకుండా చేయాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాలో ఎక్కువ శాతం తప్పులు దొర్లుతున్నాయని రాజకీయ పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని, అటువంటి వాటికి అవకాశం లేకుండా జాబితాలు తయారు చేయాలన్నారు.

క్లినికల్ రీసెర్చిపై గీతంలో సదస్సు

ప్రజాశక్తి -మధురవాడ : ఫార్మసీ విద్యను అభ్యసిస్తున్న వారికి క్లినికల్ రీసెర్చిలో గల ఉపాధిఅవకాశాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యాన సోమవారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. పూణెకు చెందిన క్లినోవీ రిసెర్చి ప్రైవేటు లిమిటెడ్ డైరక్టర్ డాక్టర్ ఐ.రాధిక ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగింస్తూ, ఔషధ రంగంలో క్లినికల్ రీసెర్చికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా ఫార్మసీ విద్యార్థులు నిరంతరం అభ్యసకులుగా కొత్త విషయాలను నేర్చుకుంటూ ఎదగాలన్నారు. భావప్రకటన సామర్థ్యం, పరిశోధనల పట్ల ఆసక్తి, ఎంపిక చేసుకున్న అంశాలపై లోతైన అవగాహన ద్వారా అంచెలంచెలుగా ఎదగాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ, ఫార్మసీ పట్టభద్రులకు క్లినికల్ రీసెర్చి అసోసియేట్స్, క్లినికల్ రీసెర్చి కో-ఆర్డినేటర్, ఫార్మకోవిజిలెన్స్ అసోసియేట్స్ వంటి విభాగాలలో అపార ఉద్యోగ అవకాశాలున్నాయన్నారు. సదస్సులో సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొని ప్రసంగించారు.

నేరాలు ఘోరాలు

లారీని ఢీకొట్టిన కారు

- తండ్రి మృతి, కుమారునికి గాయాలు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం జాతీయ రహదారిపై ఆదివారం ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం బొమ్మిక జగన్నాథపురం గ్రామానికి చెందిన కరకవలస రమణమూర్తి (57) అక్కడికక్కడే మృతిచెందారు. ఆయన కుమారుడు దేవి సంతోష్ కుమార్ (31) తీవ్రంగా గాయపడి విశాఖపట్నంలోని ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... ఏపి 39 కెజె 9236 నెంబరు కారులో పార్వతీపురం నుంచి విశాఖపట్నంలోని మద్దిలపాలెంలో ఉంటున్న కుమార్తె, అల్లుడు ఇంటికి రమణమూర్తి వస్తున్నారు. రమణమూర్తి ఎల్ఐసి ఏజెంట్‌గా పనిచేస్తున్నారు. అతని భార్య రమణి ఏడేళ్ల క్రితం మృతి చెందారు. కుమార్తె గాయత్రి మద్దిలపాలెంలో నివసిస్తోంది. వారిని కలవడానికి వెళ్తున్న క్రమంలోనే ఈ విషాదకర ఘటన చోటు చేసుకుంది. సంతోష్ కుమార్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. అతని అత్తవారూ విశాఖపట్నంలోనే ఉంటున్నారు. రమణమూర్తి మామ పిలకలపల్లి సీతారామస్వామి కూడా గతంలో రోడ్డు ప్రమాదంలోనే మరణించారు. ఆనందపురం సిఐ చింత వాసునాయుడు నేతృత్వంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పేకాట శిబిరంపై దాడి : ఏడుగురు అరెస్టు

ప్రజాశక్తి -భీమునిపట్నం : పట్టణంలోని ఓ రిసార్ట్‌లో పేకాట శిబిరంపై టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఎం.భరత్‌కుమార్, స్థానిక ఎస్ఐ ఎన్.గౌరి నేతృత్వంలో పోలీసులు ఆదివారం అర్ధ రాత్రి ఆకస్మికంగా దాడి చేశారు. సిఐ బి.తిరుమలరావు కథనం ప్రకారం... స్థానిక రిసార్ట్‌లో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి నుంచి రూ.2.51 లక్షలు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఎస్ఐ ఎన్.గౌరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడు వీరంగం : ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-గోపాలపట్నం : జివిఎంసి 89వ వార్డు పరిధి కొత్తపాలెంలో ఆదివారం రాత్రి యువకుడు వీరంగం సృష్టించాడు. ముగ్గురిపై చాకుతో దాడికి దిగాడు. వీరికి తీవ్ర రక్తస్రావం కావడంతో కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. గోపాలపట్నం పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... చందక సురేంద్ర(20) కొత్తపాలెంలో నివాసముంటున్నాడు. సురేంద్రకు సరిపాక రాజేష్, అమరపిన్ని కనకరాజు, లంక మణికంఠకు పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి కాపు రామాలయం సమీపంలో నూడిల్స్ షాపు వద్ద వీరు ఘర్షణకు దిగారు. గతంలో నిందితుడు సురేంద్ర తమ్ముడు సూర్యకుమార్‌ను రాజేష్, కనకరాజు, మణికంఠ కొట్టారనే పగతో అరటిపండు కోసే చాకుతో మద్యం మత్తులో విచక్షణ రహితంగా సురేంద్ర దాడి చేశాడు. అమరపిన్ని నూకరాజు పొట్ట భాగంలోను, సరిపాక రాజేష్ తలపైనా, లంక మణికంఠ వీపుపైనా చాకుతో దాడిచేశాడు. విపరీతమైన రక్తస్రావం కావడంతో బాధితు బంధువులు గోపాలపట్నంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం కెజిహెచ్‌కు తరలించారు. నిందితుడు నరేంద్ర గతంలో చిల్లర దొంగతానాలు చేసేవాడని, గంజాయి తాగే అలవాటు ఉందని స్థానికులు చెబుతున్నారు. నరేంద్రతోపాటుగా అతడి స్నేహితులు అక్షయ్, సతీష్, నందన్, సూర్యకుమార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

అప్పన్నకు బంగారు పుష్పం

బహూకరణ

ప్రజాశక్తి- వేపగుంట : శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామికి 00.17.500 మిల్లీ గ్రాముల బంగారు చెంపంగి పువ్వును అనకాపల్లి మండలం సిరసపల్లి గ్రామానికి చెందిన అల్లవరపు త్రిమూర్తులు దంపతులు ఆదివారం ఆలయ కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాధరావుకు బహూకరించారు. ఈ బంగారు చెంపంగి పువ్వును ఆలయ గోల్డ్ అప్రైజర్ సాంబమూర్తి పరీక్షించి తూనిక వేసి రసీదును అందజేశారు. వీరికి ఆలయ సంప్రదాయ ప్రకారం అంతరాలయంలో స్వామివారి వద్ద ప్రత్యేక పూజలు జరిపించారు. వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు. సహాయకార్యనిర్వహణాధికారి వాడ్రేవు రమణమూర్తి, నక్కాన ఆనంద్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డివిఎస్.రామరాజు, పిఆర్ఒ నాయుడు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

నిర్వాసిత కాలనీల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి -గాజువాక : నిర్వాసిత కాలనీల అభివృద్ధికి కృషిచేస్తానని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. జివిఎంసి 75వ వార్డు పరిధిలో రూ.3.53 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మరో ఏడాదిలో పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, కూటమి నాయకులు పులి వెంకటరమణారెడ్డి, కె.వరలక్ష్మి, మసిరి శ్రీనివాసరావు, పెద్దాడ సోమునాయుడు, ఉరుకూటి అప్పారావు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ కుంచుమాంబ అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
మాధవధారలో కొలువైన
శ్రీశ్రీశ్రీ కుంచుమాంబ, కనక మహాలక్ష్మి,
కొత్త మహాలక్ష్మి అమ్మవార్ల పండుగల
సందర్భంగా గ్రామ ప్రజలకు, మా కష్టమర్లకు,
హృదయపూర్వక శుభాకాంక్షలు

సనపల జయకృష్ణ
విశాఖపట్నం CSB
బ్యాంకు బ్రాంచి మేనేజర్
మాధవధార, విశాఖపట్నం.

శ్రీశ్రీశ్రీ కుంచమాంబ అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
గాయత్రి విద్యా మందిర్
GAYATHRI VIDYA MANDIR (E.M.)
Recognised by the Govt. of A.P.
Play School to X Class
ADMISSIONS
OPEN 2025-2026

Muralinagar, Madhavadhara, Visakhapatnam-7
Cell : 9493428521

శ్రీశ్రీశ్రీ కుంచుమాంబ అమ్మవారి పండుగ శుభాకాంక్షలు

మాధవధారలో కొలువైన
అమ్మవార్ల పండుగల
సందర్భంగా గ్రామ ప్రజలకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు,
అభిమానులకు,
హృదయపూర్వక
శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ తమ్మినేని లోహితరావు-తమ్మినేని పద్మజ
51వ వార్డు అధ్యక్షులు, విశాఖ జిల్లా మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్, విశాఖ పార్లమెంట్ జిల్లా
భారతీయ జనతా పార్టీ సెక్రటరీ, భారతీయ జనతా పార్టీ

శ్రీహరిపురం హాస్పిటల్‌ను ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలి

ప్రజాశక్తి-ములగాడ : శ్రీహరిపురంలోని జివిఎంసి ఎఫ్ఆర్‌యు ఆస్పత్రిని ప్రభుత్వమే నడిపించాలని జివిఎంసి సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యాన సోమవారం ఆసుపత్రి వద్ద ధర్నా చేశారు. ధర్నాకు ముఖ్య అతిథిగా డాక్టర్ బి.గంగారావు హాజరై మాట్లాడుతూ, గత 30 సంవత్సరాల నుండి జివిఎంసి ఆధీనంలోనే శ్రీహరిపురం గుల్లలపాలెం ప్రభుత్వ ఆసుపత్రి నడుస్తోందని, తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో ఏడు వార్డుల పరిధిలోని రెండు లక్షల మంది ప్రజలకు ఈ ఆస్పత్రి పెద్దదిక్కు అన్నారు. ఈ ఆస్పత్రిని జివిఎంసి ఆధీనంలో నడవకుండా కోరమండల్ ఫెర్టిలైజర్స్, ఎఎంజి ఫౌండేషన్‌కు అప్పజెప్పడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జివిఎంసి ఆధీనంలో ప్రభుత్వమే నడిపించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లకు అప్పజెప్పడంతో ఆసుపత్రిలో మందులు, సిబ్బంది కొరత, ఎక్స్‌రే, సిబిసి, ఎల్ లైజర్ వంటి లేబ్ టెస్ట్‌లు లేకపోవడంతో రోగులకు సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆసుపత్రి నిర్వహణను కోరమండల్‌కు ఇస్తే యూజర్ చార్జీల పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నారని, పేదలపై భారం పడుతుందని, తక్షణమే ఈ విధానానికి స్వస్తి పలికాలని డిమాండ్‌చేశారు.

సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ, ఎన్నికల్లో కూటమి నేతలు శ్రీహరిపురం ఎఫ్ఆర్‌యు ఆసుపత్రిని 100 పడకలుగా మారుస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కార్పొరేట్, ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకోలేనిపేద ప్రజలకు శ్రీహరిపురం హాస్పిటల్లో ఎంతగానో ఉపయోగపడు తుందని తెలిపారు. అటువంటి ఆసుపత్రి నిర్వహణను ప్రయివేటుకు అప్పజెప్పడంతో ప్రజలకు వైద్యం భారమైందన్నారు. బిపి, సుగర్, కిడ్నీ తదితర అన్ని వ్యాధులకు మందులు అందుబాటులో ఉంచాలని, వైద్యానికి తగ్గ డాక్టర్లను నియమించాలని డిమాండ్‌చేశారు. ఎమ్మెల్యే గణబాబు జోక్యం చేసుకొని వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరారు. కోరమండల్ కాలుష్యంతో ప్రజలు అనారోగ్యం పాలవుతుంటే అదే కంపెనీకి ఆసుపత్రిని అప్పగించడం దుర్మార్గమన్నారు. వైద్యానికి ఫీజుల రూపంలో డబ్బులు గుంజుకోవడం మరింత దారుణమన్నారు. జివిఎంసి కమిషనర్ స్పందించి తక్షణమే కోరమండల్‌కు ఇచ్చిన నిర్వహణ బాధ్యతలను ఆపాలని, ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని కోరారు. లేకుంటే సిపిఎం ఆందోళన ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న గంగారావు, జగ్గునాయుడు

సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు మాట్లాడుతూ, ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి నాలుగు నెలల నుండి జీతాలు చెల్లించక పోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జోన్ నాయకులు కె.పెంటారావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో ఆర్.లక్ష్మణమూర్తి, మమత, విమల, సత్యారావు, బూడి శ్రీను, కె.రమణ, స్థానిక ప్రజలు ఆర్.దేవరాజు కె.నూకరాజు, జానీ, వెంకటలక్ష్మి, జ్యోతి, వరలక్ష్మి, గురు, లక్ష్మి, చాయి వాసు, ఈశ్వరరావు, సురేష్‌కుమార్. సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పిసిఎల్, జివిఎంసి స్వచ్ఛతా పక్షోత్సవాలు

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి, హెచ్‌పిసిఎల్ సంయుక్తంగా చేపట్టిన స్వచ్ఛతా పక్షోత్సవాలను హెచ్‌పిసిఎల్ రిఫైనరీ వద్ద జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 1 నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్వాడ కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీ అధికారులను అభినందించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీతో మల్కాపురం ప్రాంతాన్ని దత్తత తీసుకొని పార్కులు, రోడ్లు, స్ట్రీట్ లైటింగ్, సెంటర్ మీడియన్‌లు, బ్యూటిఫికేషన్ తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు హెచ్‌పిసిఎల్ ముందుకు రావాలని కోరారు. అందుకు సంబంధించిన సాంకేతిక సహకారం జివిఎంసి అందిస్తుందని హెచ్‌పిసిఎల్ అధికారులకు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (విఆర్) రమేష్‌కృష్ణన్, సిజిఎం హెచ్ఆర్ గంట కిరణ్‌కుమార్, జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇఎన్‌వి.నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడే కుంచుమాంబ పండగ

మాధవధారలో సందడి వాతావరణం

ప్రజాశక్తి - మాధవధార

విశాఖలో ప్రసిద్ధిగాంచిన కుంచుమాంబ అమ్మవారి పండగ మంగళవారం మాధవధారలో జరుగనుంది. ఈ ప్రాంతంలో కుంచుమాంబ, కనకమహాలక్ష్మి, కొత్త మహాలక్ష్మి అమ్మవార్ల పండగ మహోత్సవాలు కొన్ని దశాబ్దాలుగా ఆనవాయితీగా, వైభవోపేతంగా జరుగుతున్నాయి. గతంలో అమ్మవార్ల సేవలను కంచరాన కుటుంబీకులు, ఉత్సవ నిర్వహణ బాధ్యతను సనపల (మున్సబు) కుటుంబీకులు స్వీకరించేవారు. తదనంతర కాలంలో శ్రీ మాధవ యువజన సమాజం ఈ ఉత్సవ నిర్వహణ బాధ్యతను తీసుకుంది. అమ్మవార్ల సేవలను కంచరాన చంద్రయ్య కుటుంబం చేస్తోంది.

ఫలసాయం అందాక పండగకు తెరలేత

ఏటా మాధవధారలో తొలట ఫలసాయం అందే జూన్, జూలై నెలల్లో అమ్మవార్ల పండగను నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది జూలై 3 నుంచి 20వ తేదీవరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా జూలై 3న పండగ చాటింపు, 4న అమ్మవారి సంత కార్యక్రమాలు చేపట్టారు. 5న గ్రామ పొలిమేరల వద్ద పిడతలతో సత్తెమ్మకు కంచరాన కుటుంబం వారు గ్రామ ప్రజల తరపున కుంభం పెట్టారు. 6న గ్రామ పొలిమేరల వద్ద దాగర్లలో మరిడమ్మకు కుంభం పెట్టారు. 7న కుంచుమాంబ ఆలయం నుంచి తోలేళ్ల ఉత్సవం నిర్వహించారు. మాధవధార రామాలయం ఎదురుగా ఉన్న స్థలంలో వేపకర్రతో తయారు చేసిన అమ్మవారి ప్రతిమలను ప్రతిష్ఠించారు. దీనినే సదరం పట్టు (సతకంపట్టు) అంటారు. ఉత్సవాలు అక్కడ నుంచే మొదలౌతాయి. 8న మంగళవారం ముఖ్యమైన కుంచుమాంబ అమ్మవారి పండగను నిర్వహించనున్నారు. ఆ రోజు ఉత్తరాంధ్ర జిల్లాల్లోని చాలా ప్రాంతాల నుంచి ఈ పండగకు ప్రజానీకం తరలిరానున్నారు.

వండగ నం సంబరంగా నిర్వహించే క్రమంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, స్టేజీ ప్రోగ్రాంలు, నేలవేషాలు, ఇతర పౌరాణిక, జానపద కళారూపాలు ఏర్పాటు చేశారు. వీటితోపాటు పులివేషాలు కూడా ఉంటాయి. వీటిని గ్రామస్తులే వేస్తారు. అమ్మవారిని పూలఘటంతో ఇంటింటికీ తిప్పి ఆశీర్వచనాలు పొందుతారు. సాయంత్రం ఐదు గంటలకు సదరంపట్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి ఎంతో ఉత్సాహంగా రాత్రి 12 గంటలకు కుంచుమాంబ ఆలయానికి చేరుకోవడం ద్వారా అనుపు ఉత్సవం ముగుస్తుంది. తరువాత వచ్చే మంగళవారం 15న మారువారం నిర్వహిస్తారు. 17న



కనకమహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఇది కూడా సదరంపట్టు వద్ద ప్రారంభమై, కనకమహాలక్ష్మి అమ్మవారి చెట్టు (సీతన్న గార్డెన్స్) వద్దకు చేరుకోవడంతో అనుపు ఉత్సవం ముగుస్తుంది. 20న కొత్త మహాలక్ష్మి అమ్మవారి మహోత్సవం జరుగుతుంది. ఇది కూడా సదరంపట్టు వద్ద ప్రారంభమౌతుంది. అమ్మవారి వేడుకకు వందలాది మంది మహిళలు కడవలు, బిందెలతో నీళ్ల తీసుకుని వెళతారు. అమ్మవారి చెట్టు వద్దకు చేరుకున్న తర్వాత ఈ నీటితో అమ్మవారి చెట్టుకు అభిషేకం చేస్తారు. ఆ నీటిని శిరస్సుపై చల్లుకుంటారు. ఈ ఉత్సవంతో మొత్తం పండగ ముగుస్తుంది. ఉత్సవంలో ఏర్పాటు చేసే ప్రతి సాంస్కృతిక కార్యక్రమం సందేశాత్మకంగానూ, ఉత్సాహ, వినోదభరితంగానూ ఉంటుంది.

దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో విస్తృత ప్రచారం

కార్మికుల నివాసాలకు వెళ్లి ప్రచారం చేస్తున్న కోటేశ్వరరావు

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సవరించి కార్మికులను యజమానులకు కట్టుబానిసలుగా మార్చే విధంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న జరుగు దేశ వ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ అనకాపల్లి, విశాఖ జిల్లాలో సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

పరవాడ : దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని లంకెలపాలెం, పరవాడ, తానాం, వాడచీపురుపల్లి, ఎన్‌టిపిసి తదితర ప్రాంతాల్లో సిఐటియు ఆధ్వర్యాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు మాట్లాడుతూ కనీస వేతనాలు చట్టం, సమాన పనికి సమాన వేతన చట్టం వంటి అనేక చట్టాలు రద్దు చేస్తుందని చెప్పారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, ఫార్మా పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, నాయకులు కె.పోతి నాయుడు, కె.వెంకట్రావు, వెంకటస్వామి, పిపి నాయుడు కన్నబాబు, పి గోవిందరాజు పాల్గొన్నారు.

అనకాపల్లి : దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో అనకాపల్లిలో ఆటో ప్రచార జాతా నిర్వహించారు. అనకాపల్లి బేవరేజెస్ డిపో వద్ద కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకర్రావు మాట్లాడారు. బేవరేజస్ హమాలీలకు వేతన ఒప్పందం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అమలు చేయాలని కోరారు. 9న జరుగు సమ్మె, నిరసన కార్యక్రమాల్లో పాల్గొవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కొండారావు బి.వెంకటరమణ, కార్మికులు పాల్గొన్నారు.

సబ్బవరం : 9న దేశ సమ్మెలో మిడ్డేమీల్స్ కార్మికులు పాల్గొంటున్నట్లు ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు ఎస్.గౌరీ, సీఐటీయూ నాయకులు ఉప్పాడ సత్యవతి తదితరులు స్థానిక ఎంఈఓ ఎంజే రవీంద్రబాబుకు సోమవారం సమ్మె నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎం.గౌరేశ్వరరావు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం అచ్చుతాపురంలో సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము, మండల కన్వీనర్ కె.సోమునాయుడు, ముఠా సంఘం మేస్త్రి రాజాన సత్తిబాబు, ఆర్ అప్పలకొండ, రెడ్డి చిన్నబాబు డి.అప్పలనాయుడు డి.రాజశేఖర్ పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో బైక్ ర్యాలీ చేస్తున్న సిఐటియు నేతలు

బేవరేజెస్ కార్మికులతో మాట్లాడుతున్న శంకరరావు

రావికమతం : ఈనెల 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో వెలుగు వివోఏలు పాల్గొని విజయవంతం చేయాలని రావికమతం వీవోఎల సంఘం అధ్యక్ష, కార్యదర్శిలు పి.పుష్ప, జి.సత్యవతిలు పిలుపునిచ్చారు. సిఐటియు మండల కన్వీనర్ వజ్రపు సత్యవతి ఆధ్వర్యంలో వెలుగు సిబ్బందితో కలిసి సోమవారం వెలుగు ఏపిఎం ఈశ్వరరావుకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వివోఎల కాలపరిమితి సర్క్యులర్‌ను వెంటనే రద్దు పరచాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏలు పలువురు పాల్గొన్నారు.

బిహెచ్‌ఇఎల్ గేట్ మీటింగ్‌లో పాల్గొన్న నాయకులు, కార్మికులు

చీడికాడ : ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు డివిజన్ నేతలు పిలుపునిచ్చారు. చీడికాడ, తురువోలు, చీడిపల్లి, అర్జునగిరి, చుక్కపల్లి, వరహాపురం గ్రామాల్లో ప్రచారజాత చేపట్టారు. సిఐటియు నాయకులు జి.నానిబాబు, రొంగలి దేముడు నాయుడు, బిటి దొర, నాగిరెడ్డి సత్యనారాయణలి తదితరులు మాట్లాడారు. కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విఎస్.పద్మనాభరాజు తదితరులు

నర్సీపట్నం టౌన్ : ఈనెల 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మండలంలో వేములపూడిలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కె.ప్రసన్న ఆధ్వర్యంలో సోమవారం పోస్టర్ అవిష్కరించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత లేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ ఓమ్మి నూకరాజు పాల్గొన్నారు.

మధురవాడ : సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొనాలని ప్రచారం చేస్తూ ఆటో జాతాను పిఎం.పాలెంలో విశాఖ జిల్లా ఆటో రిక్షా కార్మిక సంఘం అధ్యక్షులు పి.రాజుకుమార్ సోమవారం ప్రారంభించారు. మధురవాడ పరిధిలోని 5 నుండి 8 వార్డులలోని ప్రధాన కూడళ్ళు, ఆటో స్టాండ్లు, నివాస ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై.రామకృష్ణ, ఎస్.బన్నీవాసు, శివ, కె.చిన్న, ఎం.శ్రీను, డి.కోటి, బి.సంతోష్, చిన్నారావు, డి.కొండమ్మ, పి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ : ఆరిలోవ పాత డైయిరీ ఫారం వద్ద ఆటో జాతాను జోన్ కార్యదర్శి పి.వెంకటరావు

ఆటో ప్రచార జాతాలో మాట్లాడుతున్న వెంకటరావు

ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి.నరేంద్రకుమార్, వి.తులసీరామ్, డి.నాగరాజు, వి.భూలోకరావు, కార్మికులు పాల్గొన్నారు.

తగరపువలస : సమ్మెను జయప్రదం చేయాలని చిట్టివలస ప్రాంత ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ పెన్షనర్ల సంఘం కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది. స్థానిక జిఆర్.భవన్‌లో సంఘ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కానూరు రాంబాబు, దామోదర బాబాజీ, మోర అప్పలరాజు పాల్గొన్నారు.

ఈ నెల 9వ తేదీన సమ్మె చేయనున్నట్లు ఎ పి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి జి మంగమ్మ తెలిపారు. ఈ మేరకు ఎంఇఒ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కొండమ్మ, బంగారమ్మ, గౌరి తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మధార : స్కూల్ పిల్లల ఆటోలు కూడా బంద్ పాటించి ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలని ఎపి ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి కోరారు. అక్కయ్యపాలెం నరసింహనగర్ వద్ద ఆటో డ్రైవర్లతో సమావేశమయ్యారు.

ఆనందపురం : సిఐటియు జోన్ కమిటీ ఆధ్వర్యాన ఆనందపురం మండలంలో వేములవలస గ్రామం నుండి మార్కెట్ సెంటర్ వరకు భిన్నవేషధారణలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎన్.మూర్తి, ఎస్.అప్పలనాయుడు, నేలతి రాము, పల్ల పోతురాజు, సత్యనారాయణ, బంగారునాయుడు, అప్పలనాయుడు, శరత్ చందర్, అచ్చిబాబు పాల్గొన్నారు.

గాజువాక : ఈనెల 9వ తేదీన సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఐఎన్‌టియుసి, సిఐటియు ఫ్రంట్ ఆధ్వర్యాన భెల్ మెయిన్ గేటు వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రంట్ నాయకులు జిటిపి ప్రకాష్, వారాడ ఆనందరావు, సిహెచ్.మురళీశ్వరరావు, జి.అచ్చన్ననాయుడు, హనుమాన్, ఎస్.అప్పారావు, హెచ్.బోగేష్ పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని విశాఖ పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఐటియు నాయకులు విఎస్.పద్మనాభ రాజు, ఎఐటియుసి నాయకులు పోతన్న, హెచ్ఎంఎస్ నాయకులు జె.సూరిబాబు, సిఎఫ్‌టియుఐ జాతీయ అధ్యక్షులు ఎన్.కనకారావు, ఐఎన్‌టియుసి నాయకులు చందు మాట్లాడుతూ లేబర్‌కోడ్స్ అమలైతే కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. సమస్యలపై మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు పోర్టు ఎఒబి ఎదుట ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. సిఐటియు నాయకులు కె.సత్యనారాయణ, విడిఎల్‌బి అండ్ డాక్ వర్కర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

సబ్బవరం ఎంఇఒకు సమ్మె నోటీసు ఇస్తున్న మిడ్డేమీల్స్ కార్మికులు

శిక్షణా తరగతుల్లో పాల్గొన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

వ్యవసాయ శాస్త్రవేత్తలకు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : వ్యవసాయ శాస్త్రవేత్తలకు కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రంలో రెండు రోజులు శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్ మీరా మాట్లాడుతూ ఇది ఆధునిక, సాంకేతికత పెంపొందించే శిక్షణ కార్యక్రమమని చెప్పారు. అధునాతన సాంకేతికత అయిన డ్రోన్ టెక్నాలజీ, సోలార్ వినియోగం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం రైతులకు ఎలా తీసుకురావాలో వంటి అంశాలపై శాస్త్రవేత్తలకు మార్గనిర్దేశం చేశారు. అనకాపల్లి ఆర్ఎఆర్ఎస్ అసోసియేట్ డైరెక్టర్ సిహెచ్.ముకుందరావు శాస్త్రవేత్తలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలో సూచించారు. ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం ఉప విస్తరణ సంచాలకులు డాక్టర్ బి ముకుందరావు ఆధునిక శాస్త్రీయ విస్తరణ ఏ విధంగా చేపట్టాలో వివరించారు. ఉత్తర కోస్తా, గోదావరి ఉన్నత పర్వత శ్రేణి జోనల్స్‌కు చెందిన 52 మంది శాస్త్రవేత్తలు శిక్షణలో పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు 370 అర్జీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు ప్రజల నుండి 370 ఫిర్యాదులు అందాయి. జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, డిఆర్ఒ వై. సత్యనారాయణరావు, కెఆర్ఆర్‌సీ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎస్.సుబ్బలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీల గురించి వెంటనే సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పరిష్కారం కాని అర్జీలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, డిఆర్‌డిఎ, డ్వామా పీడీలు శచీదేవి, పూర్ణిమాదేవి, డిపిఒ ఈ.సందీప్, డిఎంహెచ్ఒ డాక్టర్ ఎం. హైమావతి, ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుధీర్ పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో....

జిల్లా పోలీసు కార్యాలయంలో పిజిఆర్ఎస్‌కు 35 అర్జీలు వచ్చాయి. ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్ఐ డి.వెంకన్న, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

కల్తీ మద్యం తయారీదారులపై చర్యలు తీసుకోవాలి

పరవాడ : పరవాడ గ్రామంలో ఇటీవల దొరికిన కల్తీ మద్యం తయారీదారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు టిడిపి గ్రామ కమిటీ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం పార్టీ నాయకులు వర్రి చంద్రశేఖర్, గండి మహేష్, బండారు చిన్నం నాయుడు, గొరుపూటి వెంకటరావు, పయిల నరేష్, కొమ్మనపల్లి శ్రీను, పయిల వెంకటరమణ, రాజులునాయుడు పాల్గొన్నారు.

భూముల రికార్డులు ఆన్‌లైన్ చేయాలి

కె.కోటపాడు : మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ భూములు రీసర్వే పూర్తయినా ఆన్‌లైన్ చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆన్‌లైన్ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గొర్లే దేవుడు బాబు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. మండలంలోని కింతాడ, దాలివలస, కె.సంతపాలెం, ఆర్లి గ్రామాల్లో భూముల రీ సర్వే నిర్వహించి సంవత్సరం పూర్తయినా నేటికీ ఆన్లైన్ చేయలేదని తెలిపారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వినతి

అనకాపల్లి : జిల్లాలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.బాలాజీ మాట్లాడుతూ అనకాపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, గతేడాది నుండి పెండింగ్లో ఉన్న విద్యా వసతి, విద్యా దీవెన నిధులు విడుదల చేయాలని, జిల్లాలోని ఎస్టీ, బిసి హాస్టళ్లలో సరిపడా వర్కర్స్‌ను నియమించాలని, యలమంచిలి, పాయకరావుపేట, అనకాపల్లి బాలికల సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, శిథిలావస్థలో ఉన్న నక్కపల్లి మండలం గొడిచర్ల బాలుర హాస్టల్‌కు మరమ్మతులు చేయాలని, నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కారం చేయకపోతే చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కృపానంద, రాము పాల్గొన్నారు.

పిల్లల కోసం ఆటో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు

విద్యార్థులకు సొంత ఖర్చులతో ఆటో ఏర్పాటు

ప్రజాశక్తి-కశింకోట : కిలో మీటర్ దూరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు వెళ్తున్న 1 నుండి 5వ తరగతులకు చెందిన 11 మంది విద్యార్థులకు ఉపాధ్యాయుడు గాడి శ్రీనివాసరావు తన సొంత ఖర్చులతో ఆటో ఏర్పాటు చేశారు. కశింకోట మండలం తాళ్లపాలెం నెంబర్-3 పాఠశాల మూసి వేయడంతో ఆ పాఠశాలకు చెందిన 1 నుండి 5వ తరగతుల విద్యార్థులు 11 మందిని కిలోమీటర్ దూరంలో ఉన్న బంగారయ్యపేట నెంబర్-1లో తరలించారు. చిన్న పిల్లలు అంతదూరం రాకపోకలకు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు ఉదయం, సాయంత్రం రాకపోకలకు తన సొంత ఖర్చులు రూ.1500 వెచ్చించి ఆటోను ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయుడికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకం ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా, పాటిపల్లి ఏపి మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకుడు డాక్టర్ విల్లూరి ఉమా మహేశ్వరరావు రూపొందించిన స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకం-1ను స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొణతాల మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలంటే ఇంగ్లీష్ భాషపై మంచి ప్రావీణ్యం తప్పనిసరి అని పేర్కొన్నారు. సామాన్యులకు కూడా ఆంగ్లభాషను అందుబాటులోకి తీసుకురావాలనే మంచి ఉద్దేశంతో ఇటువంటి ప్రయత్నం చేసిన డాక్టర్ ఉమామహేశ్వరరావును కొణతాల అభినందించారు. రచయిత డాక్టర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాన్ని ఐదు భాగాలుగా రూపొందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరి, నూకాంబికా ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పీలా నాగశ్రీను, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెతకంశెట్టి జగన్మోహన్, గవరపాలెం గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, దూలం గోపి పాల్గొన్నారు.

ప్రభుత్వ సహాయ నిధి చెక్ అందజేత

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా జగన్నాథపురం గ్రామానికి చెందిన ముత్యల ప్రసాద్ కుటుంబానికి ప్రభుత్వం నుండి మంజూరైన రూ.5 లక్షల సహాయ నిధి చెక్కును కలెక్టర్ విజయకృష్ణన్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అందజేశారు. ముత్యల ప్రసాద్ విశాఖ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తూ 2020 ఆగష్టు 20న మరణించారు. వారి కుటుంబం జాతీయ మానవహక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సి)కి ఆర్థిక సహాయం కోసం అర్జీ సమర్పించింది. ఈ మేరకు ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిరాదరణకు గురైన లబ్దిదారు ముత్యల చిన్నకు ప్రభుత్వ ఆకస్మిక సహాయ నిధి కింద రూ.5లక్షలు మంజూరు చేసింది. కార్యక్రమంలో డిఆర్‌ఓ వై.సత్యనారాయణరావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-అనకాపల్లి : లంకెలపాలెం జంక్షన్ వద్ద ఇటీవల జరిగిన ఘోర ప్రమాదంలో మరణించిన అనకాపల్లి వాసులు కొణతాల అచ్చియ్య నాయుడు, రేపాకకు చెందిన జనసేన నాయకులు పచ్చికూర గాంధీ కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సోమవారం పరామర్శించారు. అలాగే అనకాపల్లి నిదానం దొడ్డి ప్రాంతానికి చెందిన సరస్వతి మెడికల్స్ వారి కుమారుడు పెతకం శెట్టి మధు అతి చిన్న వయసులోనే హార్ట్ ఎటాక్‌తో మరణించడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దీనికి ముందు పార్టీ కార్యాలయంలో పలువురు నుండి విజ్ఞాపనలు స్వీకరించారు.

ఎంఎంసి కాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : జీవీఎంసీ 83వ డివిజన్ పరిధి ఏఎంసీ కాలనీలో నెలకొన్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు భానుచందర్ (అఖి) విన్నవించారు. ఈ సందర్భంగా భానుచందర్ మాట్లాడుతూ ఇక్కడ ఎక్కువ శాతం జీవీఎంసీ పారిశుధ్ధ కార్మికులు కుటుంబాలు నివసిస్తున్నారని తెలిపారు. గతంలో నిర్మించిన ప్లాట్స్ ప్రస్తుతం శిథిల స్థితికి చేరాయని, ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. తక్షణమే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

జెసి చైర్మన్ దయామణి, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ ఎన్‌హెచ్‌ఎం జెఏసి చైర్మన్ దయామణి, జెఏసి గౌరవ చైర్మన్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా సిఐటియు కార్యాలయంలో ఏపీ ఎన్‌హెచ్‌ఎంసి జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాజు ఆధ్వర్యంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమావేశం సోమవారం జరిగింది. ఇందులో అతిథులు పాల్గొన్న దయామణి, నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 22 వేల మంది నేషనల్ హెల్త్ మిషన్‌లో 198 కేడర్లలో 15 ఏళ్లగా పని చేస్తున్నారని తెలిపారు. వీరు అత్యంత తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వీరికి మినిమం టైం స్కేలు, ఒకే కేడర్ - ఒకే వేతనం, సమాన సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కేంద్రం తీసుకొచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా 12 గంటల పని విధానాన్ని కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మెడకు ఉరికొయ్యిలా తగిలించి ప్రయత్నం చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యలపై ఈనెల 9న జరుగు కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఏపీ ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సెస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ శిరీష మాట్లాడుతూ 2018లో అప్పటి టిడిపి ప్రభుత్వం ఎంటిఎస్ అమలు చేసిందని, దానిని పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్ వివి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంటయ్య, డాక్టర్ బిఎన్ రాజు, ఎన్‌హెచ్‌ఎంలోని ఆయుష్, ఎల్‌జిఎస్, యుపిహెచ్‌సి, ఎన్‌టిఈపి, డిఐఈసి, వివిధ కేడర్ల ఉద్యోగులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు, ఎన్‌హెచ్‌ఎం నేతలు

పశు గ్రాస వారోత్సవాలను జయప్రదం చేయాలి

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈ నెల 7 నుండి 14వ తేదీ వరకు జిల్లాలో జరిగు పశుగ్రాస వారోత్సవాలను పాడి రైతులు వినియోగించుకొని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం డిఆర్‌ఓ వై.సత్యనారాయణ రావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రామ్మోహన్‌రావులతో కలిసి "పశు గ్రాస వారోత్సవాల గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశుగ్రాస వారోత్సవాలలో రైతులకు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు, జొన్న, మొక్కజొన్న, పిల్లి పెసర వంటి వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందని చెప్పారు. రైతు సేవా కేంద్రాలలో పచ్చి మేత ప్రాముఖ్యత గురించి, శాస్త్రీయ పద్ధతిలో పశు గ్రాసాలను పెంచే విధానాలు, పశు గ్రాసాలను నిల్వ చేసే పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. ఐదు నుండి ఆరు లీటర్ల పాలిచ్చే పశువులకు దాణా అవసరం లేకుండా కేవలం పచ్చి మేతతోనే పోషించవచ్చని తెలిపారు. జిల్లాలో 68.71 టన్నుల సిఎస్‌హెచ్ 24 ఎంఎఫ్ రకం జొన్నవిత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. 5 కిలోల విత్తనాల ధర రూ.460 రైతులకు రూ.115 అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే 7.06 టన్నుల ఆఫ్రికన్ టాల్ రకం మొక్క జొన్నవిత్తనాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. 5 కిలోల విత్తనాల ధర రూ.340 కాగా రూ.85 అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కెఆర్‌ఆర్‌సి ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, డిఆర్‌ఓ తదితరులు

బుచ్చయ్యపేట : అధిక పోశకాలు గల మేలు జాతి గడ్డిని రైతులు తమ పాడి పశువులకు వినియోగించడం వలన అధిక పాల దిగుబడులు సాధించవచ్చని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, బుచ్చయ్యపేట పశు వైద్యాధికారిని జె.పద్మజ తెలిపారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని దిబ్బిడి, బుచ్చయ్యపేట గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకర లక్ష్మి, సహాయకులు నాగేశ్వరరావు, సీతారామ్, రైతులు పాల్గొన్నారు.

గ్రామసభ పెట్టకుండా భూముల సర్వే సరికాదు

సిఐటియు, ప్రజా సంఘాల నేతలు నాయుడుబాబు, దేముడు

నినాదాలు చేస్తున్న ఆర్లి గ్రామస్తులు

ప్రజాశక్తి-కె.కోటపాడు

గ్రామసభ నిర్వహించకుండా భూ సేకరణ కోసం సర్వే నిర్వహించడం సరికాదని ప్రజా సంఘాల మండల కన్వీనర్ ఎర్ర దేముడు, సిఐటియు మండల కార్యదర్శి ఈ.నాయుడుబాబు అన్నారు. మండలంలోని ఆర్లి గ్రామంలో ఎస్ఇజెడ్ కోసం భూములు సర్వే చేసిన ప్రదేశాన్ని సోమవారం వారు సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. సర్వే జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్లి పరిసర ప్రాంతంలో ఎస్ఇజెడ్ కోసం 2000 ఎకరాల భూమిని సేకరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఎక్కడైనా రైతుల నుండి భూములు తీసుకున్నట్లయితే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ముందుగా గ్రామసభ నిర్వహించాలని, కాని ఇక్కడ ఎటువంటి గ్రామసభ నిర్వహించకుండా సర్వే చేయడం తగదని పేర్కొన్నారు. ఎస్ఈజెడ్ నిర్మాణ కోసం సర్వే చేస్తున్న భూములకు 20 నుంచి 30 సంవత్సరాల క్రితం ఆర్లి గ్రామానికి చెందిన పేదలకు ప్రభుత్వం డి-పట్టాలు ఇచ్చిందని తెలిపారు. ఈ పట్టాలు పొందిన రైతులు ఎంతో శ్రమించి ఆ భూములను చదును చేసుకుని జీడి, మామిడి తోటలను పెంచుకొని ఫలసాయం పొందుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇప్పుడు ఎస్ఇజెడ్ పేరుతో ఆ భూములను పేదల నుంచి లాక్కునేందుకు పూనుకుంటుందన్నారు. ముందు గ్రామసభ నిర్వహించి భూములు తీసుకున్న రైతులకు కచ్చితమైన ప్యాకేజీ ప్రకటించాలని, ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఒక ఉద్యోగంతో పాటు వారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భూములు కోల్పోయిన రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు సీమిసిరి రమణ, బోలేం కాసుబాబు, ఎస్ రమణ, కర్రి నూకరాజు, రమణ, వెంకటేష్, అక్కల సెంచు, శీను, సిరి, రాము తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో పదేళ్ల జైలు

ప్రజాశక్తి-అనకాపల్లి : గంజాయి కేసులో ఇద్దరు ముద్దాయిలకు 10 సంవత్సరాల చొప్పున కఠిన కారాగార శిక్ష, 2 లక్షల రూపాయల జరిమానా విధిస్తూ విశాఖ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు సోమవారం తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ తుహిన్ సిన్హా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం మధురవాడ చంద్రంపాలేనికి చెందిన షేక్ మస్తాన్ వల్లి, బొట్టవాని పాలేనికి చెందిన గులిమి మల్లేశ్వరరావు 2016 మే 13వ తేదీన అక్రమంగా 60 కిలోల గంజాయిని ఆటోలో తరలిస్తుండగా ముందస్తు సమాచారంతో నాతవరం పోలీసులు వెదురుపర్తి జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తూ పట్టుబడ్డారు. నాడు నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో జైలు శిక్ష జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు చెప్పినట్టు తెలిపారు.

రక్తదాన శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని వంగలి గ్రామంలో తానుబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించినట్లు నిర్వాహకులు పొట్నూరు ప్రసాద్ తెలిపారు. ఈ శిబిరంలో వంగలి, రాయపుర అగ్రహారం, టెక్కలిపాలెం, నాయనమ్మ పాలెం గ్రామాలకు చెందిన సుమారు 100 మంది యువకులు పాల్గొని 40 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. అలాగే వెంకటసత్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన సుమారు 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 30 మందికి కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల శ్రీహేమ గణేష్, ఎంపీటీసీ గవర తులసిరాజు, యర్ర శ్రీనివాసరావు, పొట్నూరి ప్రసాద్, జెట్టి గణేష్, గెంజి రాజు, అప్పారావు పాల్గొన్నారు.

సంస్కృతిలో పికిల్ బాల్ ఎరీనా ప్రారంభం

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో ఆధునాతనమైన నాలుగు కోర్టుల సముదాయంతో పికిల్ బాల్ ఎరీనాను పాఠశాల డైరెక్టర్ పి.ఉదయ నాగశ్రీ, ప్రిన్సిపాల్ ఎన్.సీతాలక్ష్మి, సీఈఓ కె.నిశాంత్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సీతాలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల శరీరక మానసిక వికాసానికి, వారు అన్ని రంగాలలో తమ ప్రతిభను ప్రదర్శించడానికి పాఠశాల యాజమాన్యం కృషి చేస్తుందని చెప్పారు.

ఉగ్గినపాలెం పాల సంఘం అధ్యక్షునిగా రమణ

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని ఉగ్గినపాలెం పాల సంఘం అధ్యక్షులుగా ఊడి రమణ సోమవారం ఎన్నికయ్యారు. ఊడి రమణ ఏడాది పాటు అధ్యక్షులుగా కొనసాగుతారు. తరువాత 2, 3 సంవత్సరాలకు తాడి రమణ, 4, 5 సంవత్సరాలకు పప్పల రమణ అధ్యక్షులుగా కొనసాగాలని సంఘం సభ్యులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు కలగా సోమేశ్వరరావు, మాజీ పాల సంఘం అధ్యక్షులు కరణం గోవింద, కలగా గోవిందా, కలగా శీను, కరణం రమణ పాల్గొన్నారు.

క్రెబ్స్ కంపెనీ తెరవాలని కార్మికుల నిరసన

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలం తేగాడ (కొత్తపల్లి)లోని క్రెబ్స్ కంపెనీని తెరిపించాలని కోరుతూ విశాఖపట్నంలోని కాలుష్య నియంత్రణ మండలి జోనల్ కార్యాలయం వద్ద కంపెనీలో కార్మికులు, ఉద్యోగులు సోమవారం శాంతియుతంగా ర్యాలీ చేశారు. అనంతరం జోనల్ కార్యాలయ అధికారి సుదర్శనరావుకు వినతి పత్రం అందించారు. కార్మికులు ఏవి అప్పారావు, కన్నబాబు, బాబురావు, నూకి నాయుడు కార్మికులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

10న పేరెంట్స్ టీచర్స్ మీట్

ప్రజాశక్తి -నక్కపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 10వ తేదీన ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌ను విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి విజయ కోరారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు.తహసిల్దార్ నరసింహామూర్తి, ఎంఈఓ నరేష్, హెచ్ఎం నూకరాజు మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అందరూ భాగస్వామ్యమై సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు.

డిసిసిబి ద్వారా రూ.1400 కోట్ల రుణాలు మంజూరు

- మంత్రి కొలుసు పార్థసారధి

ప్రజాశక్తి- మాడుగుల:డిసిసిబి బ్యాంకుల ద్వారా 1400 కోట్లు రూపాయలు రుణాలు అన్ని వర్గాల వారికి మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. సోమవారం మాడుగులలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిసిసిబి బ్యాంకు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత వైయస్సార్సీపి ప్రభుత్వం .పారిశ్రామిక వాతావరణాన్ని పూర్తిగా నాశనం చేశారన్నారని దుయ్యబట్టారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన కూటమి లక్ష్యమని తెలిపారు. త్వరలో అన్ని కంపెనీలు పూర్తి అవుతాయని వాటి ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పన చేకూరుతుందని అన్నారు. డిసిసిబి బ్యాంక్ ద్వారా మంజూరైన రుణాలను ఇన్సూరెన్స్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

మాట్లాడుతున్న మంత్రి పార్థసారధి

ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు ఏసుదాసు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు పాల్గొన్నారు.

సమస్యలను చెబుతున్న సభ్యులు

కౌలు రైతులకు కార్డులు ఇచ్చేదెన్నడు..?

- మండల సమావేశంలో అధికారులను నిలదీసిన సభ్యులు

ప్రజాశక్తి -కోటవురట్ల: కౌలు రైతుకు కార్డులు ఇచ్చేది ఎప్పుడంటూ మాకవరపాలెం మండలంలో ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సోమవారం అధికారులను పలువురు సభ్యులు నిలదీశారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు రెండు రోజుల్లో ముగుస్తుందని, నేటికీ దరఖాస్తుదారులకు అందజేయకపోవడం పట్ల సభలో పలువురు సభ్యులు వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులను నిలదీశారు. గ్రామీణ నీటి సరఫరా అధికారి సభకు డుమ్మా కొట్టడంతో ఎంపీపీ సహా పలువురు ఎంపిటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జల జీవన్ మిషన్ పనులు అస్తవ్యస్తంగా ఉండడంతో రాచపల్లి ఎంపిటీసీ సభ్యులు పాత్రుడు సభలో అధికారులను ప్రశ్నించారు. రెగ్యులర్ విద్యాశాఖ అధికారిని నియమించాలని శెట్టిపాలెం సర్పంచ్ అల్లు నాయుడు సభ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటరమణ, ఎంపీడీవో సచిదేవి, జడ్పిటిసి సభ్యురాలు పెట్ల సత్యవేణి, వైస్ ఎంపీపీ లక్ష్మి, ఎంపిటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న నాయకులు

ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-పాయకరావుపేట: ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు సోమవారం పాయకరావుపేటలో ఘనంగా జరిగాయి. ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జి గంపల చినరాజు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి ఈ వేడుకలకు జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు తోట నగేష్, సిఐ అప్పన్న హాజరయ్యారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధి కొల్లి చిన అప్పారావు, ఇంఛార్జి పోసపల్లి వెంకట్రావు, జిల్లా అధికార ప్రతినిధి కాకినాడ కనకేశ్వరావు, నియోజకవర్గ మాజీ ఇంఛార్జి సలికే గోవిందరావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరుగుల రమేష్, టౌన్ ప్రెసిడెంట్ ఆరుగుల కొండబాబు, గౌరవ అధ్యక్షుడు గంపల సుబ్బారావు పాల్గొన్నారు.

గొలుగొండ:మండలంలోని ఏఎల్.పురంలో సోమవారం బాబు జగ్జీవన్ రామ్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జలపు మణికుమారి, మారుడుపూడి రాజుబాబు, కత్తి నాగేశ్వరరావు, కుందూరు బాబ్జీ, పెదపూడి శివ సత్యనారాయణ, కాకర రమేష్, గజ్జలపు సత్యనారాయణ, గజ్జలపు చినఅప్పారావు పాల్గొన్నారు.

పెంపుడు జంతువులకు వ్యాక్సిన్

ప్రజాశక్తి -కోటవురట్ల: పెంపుడు కుక్కల పట్ల నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వాటికి యాంటీ రాబిస్ టీకాలు వేయించాలని పశు వైద్యురాలు హరిప్రియ సూచించారు. జూనోసిస్ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పలు గ్రామాలలో కుక్కలకు వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా పెంపుడు కుక్కల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.

వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు

వెబ్‌ల్యాండ్‌లో..

గిరిజనులు, దళితుల పేర్లు నమోదు చేయాలి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: వెబ్లాండ్‌లో ఆదివా సులు, దళితుల పేర్లు నమోదు చేసి, అన్నదాత సుఖీభవ పథకం వంటి పథకాలు అమలు చేయాలని సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందరావు ఆధ్వర్యంలో చేతులు జోడిస్తూ దళిత, గిరిజనులు మోకాలు పై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవిన్యూ డివిజన్ పరిధిలో రోలుగుంట మండలం పనసలపాడు. రావికమతం మండలం గర్నికం. కవగుంట, కొట్నాబెల్లి రెవెన్యూ పరిధిలో 70 మంది గిరిజనల రైతులు, 16 మంది దళిత రైతులు. జీడి మామిడి తోటలపై ఆధారపడి జీవిస్తు న్నారన్నారు. వీరికి 1976 సంవత్సరంలో కోట్ని బిల్లి రెవిన్యూ పరిధిలో రామన్న దొరపాలెం, పివిటిసి గదబ రైతులు 16 సీలింగ్ భూములకు పట్టాలిచ్చారన్నారు.. 1984 సంవత్సరంలో కె గదబ పాలెం తో పాటు కవగుంట రెవిన్యూ పరిధిలో 30 డి పట్టాలు ఇచ్చారన్నారు. గర్నికం రెవెన్యూ పరిధిలో16 కుటుంబాలకు 1986 సంవత్సరంలో డి పట్టా ఇచ్చారని తెలిపారు. వీరు గతంలో జీడి మామిడి తోటలు వేసుకొని ఆధారపడి జీవించేవారన్నారు. జగనన్న రీ సర్వేలో. సాగులో ఉండి పట్టా కలిగి ఉన్న వీరిని రెవిన్యూ రికార్డులో ప్రభుత్వం భూమిగా నమోదు చేశారన్నారు. కవగుంట రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 61 రియల్ ఎస్టేట్ వ్యాపారాలకి పట్టాలిచ్చారని తెలిపారు. రెవిన్యూ సదస్సులో వ్యక్తిగతంగా ఫిర్యాదులు చేసినా చర్యలు లేవని చెప్పారు. వీరి భూములు రెవిన్యూ రికార్డులో లేకపోవడంతో ఈ పథకాలకి అర్హులు కాలేక పోయారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెబ్లాండ్ రికార్డులో తమ పేర్లు లేకపోవడం దారుణమన్నారు. దీంతో బ్యాంకులో రుణాలు, ఎరువులు, విత్తనాలు కూడా ఇవ్వలేదని దీంతో వడ్డీ వ్యాపారస్తుల నుండి అధిక వడ్డీలు తీసుకొని వచ్చి పంటలకు పెట్టుబడి పెడుతున్నామని అన్నారు. ఇప్పటికైనా ఆర్డీవో, కలెక్టర్ సాగు చేస్తున్న భూములను పరిశీలన చేసి తమకు పథకాలు వర్తింపజేయాలని కోరారు.వీటితోపాటు పనసలపాడు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 8-1.6-9 లో ఎకరాల4-82 సెంట్లు భూమిని గమ్మిల భీమన్న దొర వారి వారసులుగా వీరు ఉన్నారని, ఎవరికీ ఎటువంటి భూములు అమ్మలేదన్నారు.జగనన్న రీ సర్వేలో తమ భూములను 5 కుటుంబాలకి పట్టాలు ఇచ్చేశారన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత జాబితాలో వారి పేర్లు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ సూరిబాబు, గిరిజన సంఘం నాయకులు ఎస్ శంకరరావు, నాగరాజు, గేమ్మిల చిన్నబ్బాయి, రాజు పాల్గొన్నారు.

మెకాళ్లపై సిపిఎం నేతల నిరసన

నిరసన చేపడుతున్న సిపిఎం నేతలు, రైతులు

పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రత్యేక వైద్య శిబిరం

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని పాత జోగుంపేట గ్రామంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి సూచించారు. కాచి చల్లార్చిన మంచినీటిని తాగాలని చెప్పారు. అనంతరం డెంగ్యూ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని దేవవరం గ్రామంలో శానిటేషన్ పనులను ఎంపీడీవో డి సీతారామరాజు పరిశీలించారు. సోమవారం ఆయన గ్రామంలో పర్యటించారు. ప్రతి ఇంటా తడి పొడి చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలించాలని సూచించారు. సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. చెత్త కుప్పలను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులున్నా హామీల అమలు

హోం మంత్రి అనిత

ప్రజాశక్తి -నక్కపల్లి:గత వైసిపి ప్రభుత్వం పాలనలో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నామని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలో దేవవరం గ్రామంలో సోమవారం ఆమె పర్యటించారు. ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఉపాధి హామీ, ఐసిడిఎస్ నిధులతో నిర్మాణం చేపట్టిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. గర్భిణీలకు సాంప్రదాయ పద్ధతిలో సీమంతం నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకొని, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివరించారు. అనంతరం ఆమె ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. దేవవరం గ్రామంలో ఉన్న ప్రతి రోడ్డు టీడీపీ ప్రభుత్వం హయాంలో వేసిందేనని, గత వైసిపి ప్రభుత్వం పాలనలో ఒక్క రోడ్డు కూడా వేయలేదన్నారు.జల జీవన్ మిషన్ పథకం ద్వారా త్వరలో ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలతో సంభంధం లేకుండా ఇంటింటికి వెళు తున్నామని, ఎన్నికలు వరకే రాజకీయాలని, అర్హత ఉన్నవారందిరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, దీంతో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, పాయకరావుపేట మండల శాఖ అధ్యక్షులు పద్దు, నాయకులు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, వైబోయిన రమణ తదితరులు పాల్గొన్నారు.

సీమంతం చేస్తున్న మంత్రి అనిత

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత

ప్రజాశక్తి-గొలుగొండ:గ్రామంలో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మండలంలోని సీహెచ్. నాగాపురం సర్పంచ్ యలమంచిలి రఘురామ చంద్రరావు తెలిపారు. గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా వర్షాకాలంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. రైతులకు అవసరమైన విత్తనాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి.సుబ్రహ్మణ్యం, సెక్రటరీ అశోక్ కుమార్, ఎంఎన్ఎం సత్యవతి, వార్డు మెంబర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్

కుంచుమాంబ పండగకు పటిష్ట ఏర్పాట్లు

ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల నుంచి భారీగా భక్తులు వచ్చే అవకాశం

ప్రజాశక్తి - మాధవధార : మంగళవారం జరిగే మాధవధార కుంచుమాంబ పండగను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీమాధవ యువజన సమాజం కన్వీనర్ సనపల రామగోపాలరావు, సహాయ కన్వీనర్ పప్పల రామచందర్రావు తెలిపారు. మాధవధార శతకంపట్టు వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా తగు చర్యలు చేపట్టామన్నారు. ఉమ్మడి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలతో పాటు తూర్పుగోదావరి జిల్లా నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తారని, ఈ మేరకు పటిష్ట ఏర్పాటు చేశామని తెలిపారు. మాధవధార ప్రాంతానికి చెందిన మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, మానవసేవే మాధవసేవ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాధవధార గ్రామ పెద్దలు, ప్రజల సహాయ సహకారాలతో అమ్మవారి పండగను ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

రామగోపాలరావు

రామచందర్రావు